
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం | 29 | ఏప్రిల్ | 2026 | పేజీలు: 08





# కొన్న ధాన్యం మిల్లులకు తరలించాలి

## ధాన్యం కొనుగోళ్లను వేగిరం చేయాలి

## రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలి

## తాగునీటి సమస్యలపై ముందస్తు చర్యలు

## రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగ వంతంగా చేపట్టాలని, రైతులు ఇబ్బందు లు పడకుండా చూడాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి అధికారులు ఆదేశించారు. మంగళవారం వరి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు వివిధ అంశాలపై కరీంనగర్ జిల్లా సైదాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా, మండల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు జిల్లా ..మిగతా 2లో





# మహోన్నత వ్యక్తిత్వం జర్నలిస్ట్ మధు స్వంతం

## మధు కుటుంబానికి అండగా ఉంటాం

## మంత్రి వెంకట్ రెడ్డి

## రూ.5 లక్షలు తక్షణ సహాయాన్ని అందజేసిన మంత్రి

## జర్నలిజం రంగానికి తీరని లోటు

## నివాళులర్పించిన మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యేలు బిఎల్ఆర్, వీరేశం, ఎమ్మెల్సీలు శంకర్, సత్యం, మాజీ ఎమ్మెల్యేలు రంగారెడ్డి, తిప్పన, భాస్కర్ రావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ఉప ముఖ్యమంత్రి సీపీఆర్ఓ, సీనియర్ జర్నలిస్టు మారబోయిన మధుసూదన్ అకాల మరణం పట్ల రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ..మిగతా 2లో



# రహదార్ల మెరుగుకు కృషి

## రోడ్డు పనులకు శంకుస్థాపన

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి




**దుబ్బాక, అక్షిత ప్రతినిధి :** దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా చేగుంట మండలం కొత్త వాల్య తండాలో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, తండా అభివృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యంగా ఈ పనులు చేపడు తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఎమ్మెల్యే ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండాలో నెలకొన్న పలు సమస్యలను గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి ..మిగతా 2లో

# తాగు నీటి ఇబ్బందులుండొద్దు

## జిల్లా కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :** జిల్లాలో వేసవిలో త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం లోని విడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జూమ్ మీటింగ్ ద్వారా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతి అధికారులు, పంచాయతి కార్యదర్శులు , మిషన్ భగిరత ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో చేతి పంపులు, బోర్ వేల్స్ మరమ్మత్తులు, పైప్ లైన్ మరమ్మత్తులను వెంటనే చేపట్టాలన్నారు. మారుమూల గ్రామాలకు మిషన్ భగిరత నీరు అందని సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల న్నారు. గ్రామ పంచాయతి ..మిగతా 2లో



## తాగు నీటి ఇబ్బందులుండొద్దు

మొదటి పేజీ తరువాయి...

ట్యాంకర్ల ద్వారా త్రాగు నీరు అందించాలని కలెక్టర్ అన్నారు. గ్రామాలలో చేతి పంపులు ఎండిపోతే ప్రత్యామ్నాయంగా వ్యవసాయ బావులు, వ్యవసాయ పంపు సెట్లను గుర్తించి యజమానులతో సమన్వయం చేసుకోవాలన్నారు. గ్రామాలలోని ప్రతి ఇంటింటికి మిషన్ భగిరత అందేవిధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. త్రాగు నీటికి ఇబ్బందులు వున్నా గ్రామాలలో గ్రామ పంచాయతి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి వాటి వివరాలను లాక్ బుక్ లో నమోదు చేయాలన్నారు. త్రాగు నీటి సమస్య ఏర్పడితే వెంటనే మిషన్ భగిరథ అధికారులకు సమాచారం అందించాలన్నారు. సర్పంచులు, వార్డు సభ్యులతో పంచాయతి కార్యదర్శులు సమన్వయం చేసుకోవాలన్నారు. గ్రామాలలో వీధి దీపాలు పగలు పూట కూడా వెలుగుతున్నాయని వెంటనే ఆన్ ఆఫ్ స్విచ్చు బోర్డులు, ఏర్పాటు చేయాలన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ కార్యక్రమమును వంద శాతం పూర్తి అయ్యేలా పంచాయతి కార్యదర్శులు బిఎల్ ఓ లకు సహకరించాలన్నారు. జనాభ గణనలో భాగంగా స్వీయ గణన ప్రక్రియ పై గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి స్వీయ గణన చేసుకునేల ప్రజలకు అవగాహన పర్చాలన్నారు. ఉపాధి హామీ పని ప్రదేశాలలో త్రాగు నీరు, నీడ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుండేలా పంచాయతి కార్యదర్శులు పర్యవేక్షించాలన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఫార్మర్ రిజిస్ట్రి ప్రక్రియలో రైతులు తమ వివరాలను నమోదు చేసుకునేల వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో డి ఆర్ డి ఓ దత్తారావు , మిషన్ భగిరత ఈ ఈ సిద్దిక్, గ్రేడ్ ఈ ఈ రాకేశ్, డిఎల్ పిఓ ఉమర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు

### కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు: కలెక్టర్ భవేశ్ మిశ్రా




**నిర్మల్ అక్షిత బ్యూరో:** నిర్మల్ జిల్లా ప్రజలకు పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.

జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల పరిస్థితి, రోజువారీగా పెట్రోల్, డీజిల్ సరఫరా, అమ్మకాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి బంక్ వద్ద వచ్చిన స్టాక్, అమ్మిన స్టాక్, మిగిలిన స్టాక్ వివరాలను డైలీ స్టాక్ రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.

అవసరానికి మించి ఎవరికి కూడా పెట్రోల్, డీజిల్ ఇవ్వకూడదని, అక్రమ రవాణా లేదా నిల్వలు జరగకుండా కఠినంగా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద పెట్రోల్, డీజిల్ అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లా ప్రజల అవసరాలకు అనుగుణంగా సరఫరా కొనసాగించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్, ఏఎస్పీలు అజ్మీరా సంకేత్ కుమార్, సాయి కిరణ్, ఆర్డీవో రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, డీఎంహెచ్ఓ రాజేందర్, బీసీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డీపీఆర్వో విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తిత్వం

# జర్నలిస్ట్ మధు స్వంతం

మొదటి పేజీ తరువాయి...



మిర్యాలగూడ పట్టణం అశోక్ నగర్‌లోని మధుసూదన్ నివాసానికి చేరుకున్న మంత్రి మధుసూదన్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మధుసూదన్ కుటుంబ సభ్యులను మంత్రి కోమటిరెడ్డి పరామర్శించి, ఓదార్చి, మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన రూ.5 లక్షలు తక్షణ సహాయం కుటుంబానికి అందజేశారు. ప్రభుత్వపరంగా మధుసూదన్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఆయన హామీఇచ్చారు. అదేవిధంగా మధుసూదన్ మృతదేహానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీలు కె.శంకర్ నాయక్, ఎన్.సత్యం, డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస నేత మధుసూదన్ మృతదేహనికి నివాళులర్పించారు. కుటుంబం సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. మధుసూదన్ ఉన్నత వ్యక్తిత్వమున్న జర్నలిస్టని, మధుసూదన్ సేవలను వారు కొనియాడారు.ఆయన మరణం జర్నలిజం రంగానికి, వ్యక్తిగతంగా తమకు తీరని లోటని ఆవేదన వ్యక్తంచేశారు. మధుసూదన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. పలువురు ప్రముఖులు నివాళు లర్పించారు. బంధు, మిత్రులు, జర్నలిస్టులు భారీగా అంతిమయాత్రలో పాల్గొన్నారు. మధ్యాహ్నం మధుసూదన్ అంత్యక్రియలు స్థానిక హిందు స్మశానవాటికలో జరిగాయి.

# కొన్న ధాన్యం మిల్లులకు తరలించాలి

మొదటి పేజీ తరువాయి...

మండల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కలెక్టర్ తో పాటు అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని ఇందుకు అవసరమైన వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పించాలని ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే పేమెంట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలన్నారు. మొదటి విడత లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పూర్తయిన ఇండ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి మంజూరైన వివిధ పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. పైపులైన్ పనులు ట్యాంక్ మరమ్మతులు లీకేజీలు పనులు చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో





మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఏమైనా మరమ్మతులు అవసరం ఉంటే నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ట భాగంగా చేపట్టాలని ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెరిగేలా చూడాలన్నారు. విద్య వైద్యము మహిళ సంక్షేమం విద్యుత్తు వ్యవసాయము తదితర అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులకు ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుపుకున్నామని కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు వెంటనే తరలించేలా చూస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటికి సంబంధించిన పనులు పెండింగ్లో ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. బడిబాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతానికి అధికారులు అంతా ప్రత్యేకంగా కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులంతా సమన్వయంతో కలిసి పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కరీంనగర్ జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, డీఆర్డీవో శ్రీధర్, డీఎస్ఓ నర్సింగరావు సివిల్ సప్లై డిఎం రజనీకాంత్ డిపిఓ జగదీశ్వర్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో యాదగిరి పలువురు జిల్లా అధికారులు మండలాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదార్ల మెరుగుకు కృషి



మొదటి పేజీ తరువాయి...

పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా గ్రామంలో కొనసాగుతున్న డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతి మౌలిక వసతిని కల్పించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తండాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమైందని, గ్రామీణ ప్రాంతాల పురోగతికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల అభివృద్ధి ద్వారానే గ్రామాల రూపురేఖలు మారుతాయని అన్నారు.

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, అధికారులు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్, మంత్రి పొన్నంకు యూత్ కాంగ్రెస్
# పాలాభిషేకం




**కరీంనగర్ అక్షిత బ్యూరో** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వం లో విలీనం చేయడం, కార్మిక సంఘాల ఎన్నికలకు సమ్మతి తెలపడం, 10 శాతం ఫిట్మెంట్‌కు అంగీకరించడం, పలు డిమాండ్ల పరిష్కారానికి అంగీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కరీం నగర్ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పరి విశాల్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని ఇందిరా చౌక్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటా లకు పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పరి విశాల్, మాజీ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ: "దశాబ్దాల ఆర్టీసీ కార్మికుల కలను నిజం చేసిన ప్రజా ప్రభుత్వం ఇది. గత పాలకులు 10 ఏళ్లు మోసం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుంది. ఇది కార్మికుల విజయం, ఆర్టీసీ కార్మికుల కన్నీళ్లు తుడిచిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుంది. ఉద్యోగ భద్రత కల్పించి, జీతాలు పెంచి, యూనియన్ హక్కులు కల్పించి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపారు. పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రిగా కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయించారు. యువత అంతా ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలి. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడమ తిప్పదు అని మళ్లీ నిరూపించింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి సిరిపురం లావణ్య నాగప్రసాద్,

అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జెరిపోతుల వాసు, నగర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుమన్, నాయకులు తరుణ్, ప్రసన్న, క్యాదాసు రాజు, సుఫియాన్ , మహమ్మద్ అమేర్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ ప్రజలకు స్వీయ గణనపై అవగాహన కల్పించాలి


**డివిజన్ కాంగ్రెస్ నాయకులు**
**కుంభం శివపటేల్**



**కాజిపేట్, అక్షిత న్యూస్ :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వీయ గణన (జనగణన)" ఆన్లైన్ నమోదు కార్యక్రమంను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని 14వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కుంభం శివపటేల్ పిలుపు నిచ్చారు..ఈ నెల ఏప్రిల్ 26వ తేదీ ఆదివారం నుంచి మే 10వ తేదీ వరకు ప్రత్యేకంగా రూపొ ందించిన వెబ్ పోర్టల్ ద్వారా ప్రతి కుటుంబం తమ గృహ, కుటుంబ వివరాలను స్వయంగా ఆన్లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించినట్లు ఆయన తెలిపారు..ఈ కార్యక్రమం ప్రజలందరికీ చేరేలా డివిజన్ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించడం అవసరమని, ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఈ ప్రక్రియలో భాగస్వా ములు కావాలని ఆయన కోరారు..స్వీయ గణన ద్వారా కుటుంబాల వాస్తవ పరిస్థితులు, సభ్యుల వివరాలు, గృహ సమాచారం ప్రభుత్వానికి సమగ్రంగా అందుబాటులోకి వస్తాయని, భవిష్యత్ సంక్షేమ పథకాల అమలులో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు కావున డివిజన్ ప్రజలందరూ ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా మే 10వ తేదీ లోపు తమ వివరాలను ఆన్లైన్‌లో

# కల్వకుర్తిలో ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**తెలంగాణ విద్యుత్ సంస్థ సిఎండి జితేష్ వి.పాటిల్ కు వినతి పత్రాన్ని అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్**



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి** కల్వకుర్తి మున్సిపాలి టీలో అడిగిన పనులు.....

1. తిమ్మరాశిపల్లి మరియు సిలార్ పల్లి సబ్ స్టేషన్ల నిర్మాణములు తొందరగా పూర్తిచేయాలి.
2. విద్యానగర్ కాలనీలో 33 కె.వి. ఫీడర్, సిర్సనగండ్లకు సంబంధించిన కేబుల్ 2.5 కిలోమీటర్ల ఉన్నది. దీనిని వెంటనే తొలగించాలి. ఇట్టి విషయంలో శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గం గారు లేఖ ఇవ్వడం జరిగినది.
3. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ లేక కాలనీ పూర్తిగా బురదమయమైనది. ఎలక్ట్రిసిటీ కార్యాలయం ప్రాంగణం నుండి డ్రైనేజీ నిర్మాణమునకు అనుమతి ఇవ్వగలరని కోరడమైనది. దీనివలన డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుంది. ఇట్టి విషయంలో శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గం లేఖ ఇవ్వడం జరిగినది.
4. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో కొత్త కాలనీలు చాలా ఏర్పడ్డవి. కాబట్టి 200 పోల్స్ మరియు అవసరమైన మెటీరియల్ వెంటనే మంజూరు చేయగలరని కోరడమైనది.
5. కల్వకుర్తి మున్సిపాలిటీకి 25 కె.వి. ట్రాన్స్ ఫార్మర్లు 100 మంజూరు చేయగలరని కోరడమైనది.
6. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శానావాజ్ ఖాన్, కౌన్సిలర్ కొల్లూరి రాజేష్ కుమార్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై అవగాహన శిక్షణా కార్యక్రమం



**కొత్తపల్లి గ్రామం,మాగనూర్ మండలం, అక్షిత ప్రతినిధి :** యం.ఈ. ఓ.సుద ర్శనగౌడ్ అధ్యక్షతన సమ క్షంలో ప్రకృతి వ్యవసా యం పై అవగాహన కార్యక్రమం గ్రామం కొత్తపల్లిలో మంగళవారం రైతువేదికలో నిర్వహిం చడం జరిగినది.ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం మనిషి మనుగడకు ఎంత గానో దోహదపడుతుందని చెప్పారు.భూమికి మనం ఇచ్చే ఎరువుల వల్ల మన ఆరోగ్యం అదారపడి ఉన్నదని పేరుకు న్నారు.సేంద్రియవ్యవసాయం ప్రకృతికి గాని,భూమికి, ప్రాని కోటికి ఎంతగానో మేలుకల్గు తుంది అని చెప్పారు.,సేంద్రియ వ్యవసాయం ద్వారా పంది ంచిన పంట తల్లి పాలు లాంటిదని పేరుకొన్నారు.కెమికల్ ఎరువుల వాడకం వల్ల మనిషి పుట్టుక ఉత్పత్తి ఆగిపోతున్నదని పేరుకొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యల్.మహా దేవమ్మ,యల్.హన్మంతు,ఎక్స్,ఎంపీటీసి బి.తయప్ప,టి.విజయ కుమార్.తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ భవేష్ మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** నిర్మల్ జిల్లాకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ భవేష్ మిశ్రాను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్, ఈరోజు కలెక్టర్ కార్యాలయ ంలోని వారి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు మల్లేష్, సమ్మయ్య, ఆర్.ఐ రామ్ నిరంజన్ రావ్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## కిడ్నీ బాధితుడికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండ



**కల్వకుర్తి అక్షర ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందినకటామోనీ మహేష్ కిడ్నీ మార్పిడి చికిత్స నిమిత్తం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మానవత్వంతో స్పందించి 10,000 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ఉప్పల వెంకటేష్ సహకారం తో గ్రామ ఉప సర్పంచ్ దొబ్బల రాజీవ్ వీరబొమ్మ బుచ్చిబాబు వంశీ బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తిరుపతయ్య, భరత్ మరియు మోహన్, స్వామి తదితరులు పాల్గొన్నారు కష్టకాలంలో ఆపన్న హస్తం అందించిన ఉప్పల వెంకటేష్ కి ఈ సందర్భంగా మహేష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది

# ముధోల్ అంగన్వాడీల్లో అవినీతి జోరు...

### ఉపాధ్యాయినులపై వసూళ్ల భారం!

### సెలవులకు కూడా 'చెల్లింపు' తప్పనిసరి... నాసిరకం పోషకాహారం సరఫరా ఆరోపణలు

### విచారణకు సీఐటీయూ డిమాండ్



**నిర్మల్ అక్షిత బ్యూరో:--** ముధోల్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు అవినీతి కేంద్రాలుగా మారిపోయాయని సీఐటీయూ నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, డీడబ్ల్యూఓ కార్యాలయాల్లో వినతిపత్రం సమర్పిస్తూ, తక్షణమే పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ, ప్రాజెక్టులో పనిచేస్తున్న అంగన్వాడీ ఉపాధ్యాయినులపై కొంతమంది మధ్యవర్తుల ద్వారా అక్రమ వసూళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. సెలవు తీసుకోవాలంటే ఆ రోజు వేతనాన్ని చెల్లించాల్సిన పరిస్థితి నెలకొనడం తీవ్రంగా ఆందోళన కలిగిస్తున్నదని అన్నారు. చెల్లించిన వారికి మాత్రమే హాజరు నమోదు చేసి సెలవులు మంజూరు చేస్తుండగా, మిగిలిన వారికి వేతనాల్లో కోతలు విధించడం, మెమోలు ఇవ్వడం ద్వారా వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు.

ఫోన్‌పే, గూగుల్ పే వంటి డిజిటల్ మార్గాల ద్వారా కూడా వసూళ్లు జరుగుతున్నట్లు సమాచారం వెలుగులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ఇటీవల కూరగాయలు, ఇతర సరుకుల బిల్లుల పేరుతో ఉపాధ్యాయినుల నుంచి రూ.750 నుంచి రూ.1000 వరకు, ఆయాల నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. సంక్రాంతి, దసరా వంటి పండుగల పేరుతో కూడా వేతనాల్లో అక్రమ కోతలు విధిస్తున్నారని అన్నారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి. లలిత మాట్లాడుతూ, చిన్నారులకు అందించాల్సిన పోషకాహారంలో నాసిరకం సరుకులు, చిన్న పరిమాణ గుడ్లు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రశ్నించిన ఉపాధ్యాయినులను పర్యవేక్షణాధికారులు వేధిస్తున్నారని తెలిపారు. చిన్నారుల సంక్షేమం కోసం పని చేయాల్సిన అధికారులు అవినీతి చర్యలకు పాల్పడటం తీవ్రంగా ఖండనీయమని అన్నారు.

**డిమాండ్లు**

ముధోల్, భైంసా ప్రాజెక్టుల్లో జరుగుతున్న అక్రమాలపై వెంటనే ఉన్నత స్థాయి విచారణ. బాధ్యులపై కఠిన శాఖాపరమైన చర్యలు. అంగన్వాడీ ఉపాధ్యాయినులపై వేధింపులకు తక్షణం చెక్. చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బి. సుజాత, అంగన్వాడీ యూనియన్ నాయకులు శైలజ, రజియా, కవిత తదితరులు పాల్గొన్నారు.

## రమా సహిత సత్యనారాయణ స్వామిని దర్శించుకున్న మేయర్.



**కరీంనగర్ అక్షిత బ్యూరో** కరీంనగర్ నగరంలోని రాంనగర్ శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామిని మంగళవారం రోజు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ దర్శించుకున్నారు. స్థానిక కార్పొరేటర్ గాజరమ శివరాం ఆధ్వర్యంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, పలువురు కార్పొరేటర్లు, నూతనంగా ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. సందర్శించారు. ఈ సందర్భంగా వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్థానిక కార్పోరేటర్ గాజ రమశివరాం మేయర్, డిప్యూటీ మేయర్లతో పాటు నూతనంగా ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులను శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కార్పోరేటర్లు బండ రమణారెడ్డి, బండారి వేణు, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, నూతనంగా ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులు కన్న కృష్ణ, బల్బీర్ సింగ్, నందకుమార్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లాలో దారుణం

### ఖాజీపూర్ గ్రామంలో వ్యక్తిని బండరాయి తో కొట్టి చంపిన దుండగులు



**నారాయణ పేట, అక్షిత ప్రతినిధి:** మద్దూర్ మండలం ఖాజీ పూర్ గ్రామ శివారులోని ఉన్న పౌల్ట్రీ ఫారం దగ్గర అహ్మద్ (36) అనే వ్యక్తిని బండ రాయితో మోదీ చంపిన గుర్తు తెలియని వ్యక్తులు, విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది..

## శ్రీశ్రీశ్రీ శివాలయం..ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి 5.00,000/- లక్షలు విరాళం ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చెర్కూర్ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ శివాలయం, ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ఉమ్మడి చెరుకూరు గ్రామ పంచాయతీ గ్రామానికి చెందిన బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, ప్రముఖ సామాజిక వేత్త, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి 5,00,000/- విరాళం అక్షరాల "ఐదు లక్షల రూపాయలు అందచేశారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకి గోలి గోవర్ధన్ రెడ్డికి చెక్కు అందచేశారు. ఈ కార్యక్రమంలో గోలి రాజేందర్ రెడ్డి, గోలి విష్ణువర్ధన్ రెడ్డి, అల్లె సందీప్ గంగపుత్ర కేశమోని రామచంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు పునాది.



ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచార ప్రముక్ తరిగొప్పుల శంకరయ్య జీ.

**కరీంనగర్ అక్షిత బ్యూరో** శ్రీ అభయాంజనేయ స్వామి సహిత జిటేశ్వర కాశి విశ్వనాథ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో రేణుకుంట ఉప మండల కేంద్రంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ ప్రచార ప్రముక్ తరిగొప్పుల శంకరయ్య జీమాట్లాడుతూ, హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు, దేశ రక్షణకు పునాదిలాంటిదన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ ఐక్యత అత్యంత అవసరమని, కుల ,ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఒకే కుటుంబంగా భావించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో సంఘం దేశహితం, మాతృభూమి సేవ, హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసిందన్నారు. వందేళ్ల ఉత్సవాల భాగంగా 'పంచ పరివర్తన్' దిశగా సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సామాజిక సమరసత, సంస్కృతి-సాంప్రదాయాల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర నియమావళి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా సంఘం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా మహిళా వక్త శ్రీమతి లెక్కల రమాదేవి, విష్ణు సేవనంద స్వామిజీ మాట్లాడుతూ, సనాతన ధర్మం, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని, విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో హిందూ ఐక్యత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు దేవా రాజు, సమితి బాధ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ ఉప సర్పంచ్ ,వివిధ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేలకొండపల్లి జంతు శాస్త్ర అధ్యాపకుడు నాగేశ్వర్ రావుకి రేబ్బన ప్రిన్సిపాల్‌గా పదోన్నతి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లాకు చెందిన ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ సెక్రటరీ బి నాగేశ్వర్ రావు ప్రభుత్వ జూనియర్ కళాశాల నేలకొండపల్లిలో జంతుశాస్త్ర అధ్యాపకుడిగా సేవలందిస్తూ ప్రస్తుతం కొమరం భీం జిల్లా రేబ్బన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా విద్యావర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గత 18 సంవత్సరాలుగా జంతుశాస్త్ర అధ్యాపకుడిగా విశేష సేవలందించిన ఆయన విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేశారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ పరీక్ష విభాగంలో అనేక కీలక కార్యక్రమాల్లో పాల్గొని తన ప్రతిభను నిరూపించారు. ఖమ్మం జిల్లాలో 2018 సంవత్సరం నుండి ఇప్పటివరకు నిర్వహిస్తున్న ఎంసెట్ / నీట్ ఉచిత కోచింగ్ క్యాంపులలో కోఆర్డినేటర్ గా ప్రధాన పాత్ర పోషిస్తూ వందలాదిమంది విద్యార్థులకు ఉన్నత విద్యకు మార్గదర్శకత్వం అందిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు పోటీ పరీక్షలపై అవగాహన కల్పించి మంచి ఫలితాలు సాధించేలా ప్రోత్సహిస్తున్నారు.

అలాగే సంఘంలో కార్యకర్తగా బాధ్యుడిగా సంఘ పిలుపునకు స్పందిస్తూ ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. అధ్యాపక హక్కుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధి విద్యా ప్రమాణాల పెంపు కోసం నిరంతరం కృషి చేశారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తూ బీసీ ఎస్సీ స్టడీ సర్కిల్స్‌లో గ్రూప్స్ విద్యార్థులకు విషయ నిపుణుడిగా సలహాలు అందిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. ఇలాంటి సేవా తపన కలిగిన అధ్యాపక మిత్రునికి రేబ్బన ప్రిన్సిపాల్‌గా పదోన్నతి రావడం పట్ల ఖమ్మం జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి రవి బాబు జిల్లా ప్రిన్సిపల్ సంఘ అధ్యక్షులు సింహాచలం కార్యదర్శి నవీన జ్యోతి జూనియర్ లెక్చరర సంఘం అధ్యక్షులు ప్రమీల సంఘ బాధ్యులు ఇతర సంఘ అధ్యక్షులు బాధ్యులు సహచర అధ్యాపక మిత్రులు సంఘ నాయకులు నేలకొండపల్లి కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# యాసంగి వరి ధాన్యము కొనుగోళ్లకు ఏర్పాట్లు చేపట్టాలి



## అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్

**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో** జిల్లాలో యాసంగి వరి ధాన్యము కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్ అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు పై వ్యవసాయ శాఖ, సహకార శాఖ, పౌర సరఫరాల శాఖ, గ్రామీణా భివృద్ధి శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశానికి గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దత్తారావు, జిల్లా సహకార శాఖ అధికారి బి మనోహర్, జిల్లా మేనేజర్ పౌర సరఫరాల శాఖ రజిత తో కలిసి అదనపు కలెక్టర్ ఎం, డెవిడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి వరి ధాన్యము కొనుగోళ్లకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. సెర్ఫ్ ఆద్వర్యంలో 14 కొనుగోలు కేంద్రాలు సహకార శాఖ, ఆద్వర్యంలో 19




కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. యాసంగి వరి ధాన్యం ఎ గ్రేడుకు క్వింటాలుకు 2389 రూపాయలు,, సాదారణ రకం ధాన్యం క్వింటాలుకు 2369 రూపాయల మద్దతు ధర , సన్న రకం వరి ధాన్యం క్వింటాలుకు బోనస్ 500 రూపాయలు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కొనుగోలు కేంద్రాలు విశాల ప్రదేశంలో ఉండేలాగా కొనుగోలు కేంద్రాలలో రైతులాకు ఇబ్బందులు లేకుండా నీడా, త్రాగు నీరు, ఓ. ఆర్. ఎస్ ప్యాకెట్లు, వెలుతురు, టార్పలిన్ కవర్లు, గన్నిబ్యాగులు అందుబాటులో ఉండేలా సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రస్తుతము వరి ధాన్యం కోతలు మొదలైందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ళు చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని తూకం వేసి వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యము కొనుగోళ్ళు పూర్తిగా ఓ పి ఎం ఎస్ విధానంలో ఉంటుందని తెలిపారు. రైతులు తాము పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయించి మద్దతి ధర పొందేలా రైతులకు అవగాహన కలిగించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ళు చేపట్టాలన్నారు. ఈ సమావేశం లో కాగజ్ నగర్ వ్యవసాయ శాఖ సహాయ సంచాల కులు మనోహర్, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార శాఖ, సెర్ఫ్ అధికారులు, సెంటర్ ఇంచార్జులు, పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు బానిసలు కాకుండా యువతను కాపాడుకుందాం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:** డ్రగ్స్‌కు బానిసలుగా మారకుండా యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు తెలియజేసారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా పోలీస్ కమిషనర్ పరిధిలోని పెండింగ్ కేసులు, నిందితుల అరెస్తు, కేసుల దర్యాప్తు, నేర నియంత్రణ కోసం సంబంధిత పోలీస్ అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమీషనర్ సంబం ధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుకోవడంతో పాటు, పెండింగ్ కేసుల, కేసుల పురోగతికై తీసుకో వాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులు సూచనలు, సలహాలను అందజేసారు. అనంతరం అధికారులను ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మూగ జీవాల అక్రమ రవాణాపై అధికారులు అప్రమత్తంగా వుండాలని, ముఖ్యంగా ఇతర ప్రాంతాలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాకుండా అలాగే ఇక్కడి ఇతర ప్రతి ప్రాంతాలకు మూగ జీవాలను తరలించకుండా జాగ్రత్త పడాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్ణీత సమాయాల్లో షాపులు మూసి వేసే విధంగా స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, సమయ పాలన పాటించని షాపుల యజమానులను కేసులను నమోదు చేయడంతో పాటు వారి డిసిపి స్థాయి



పోలీస్ అధికారుల ఏదుట బైండోవర్ చేయాల్సి వుంటుందని, అలాగే పెట్రోల్, డిజిల్ కోరతపై తప్పుడు ప్రచారం కారణంగా పెట్రోల్ బంకులకు తరలివస్తున్న రద్దీని దృష్టిలో వుంచుకోని ఎలాంటి శాంతి భద్రత సమస్యలు రాకుండా స్థానిక పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టాలని. మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా విద్యా సంస్థలతో పాటు, గ్రామాల్లో, ప్రధాన కూడళ్ళల్లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలోని ఎలాంటి పోగాకు ఉత్పత్తులకు సంబంధించి విక్రయాలు జరగకుండా తగు చర్యలు చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు.

అనంతరం పోలీస్ మత్తు పదార్థాల నియంత్రణతో పాటు, పోక్సో కేసుల్లో నిందితులకు





శిక్షలు ఖరారు కావడంలో ను ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా నగదు రివార్డులతో ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, ట్రైనీ ఐపిఎస్ మనిషా నేహ్రా, అదనపు డిసిపిలు రవి,బాలస్వామి,సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, సబ్-ఇన్స్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన నేలకొండపల్లి ఎస్సై సంతోష్ సర్పంచ్ బోయిన వేణు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామ యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నేలకొండపల్లి ఎస్సై సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామ సర్పంచ్ బోయిన వేణుతో కలిసి ప్రారంభించారు. వేసవి కాలం దృష్ట్యా తీవ్రమైన ఉష్ణోగ్రతల ప్రభావంగా గ్రామ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండాలని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్ బోయన రేణుకా రావు సూరేపల్లి ప్రభాకర్ లింగం వేణు ఉదయ్ కిరణ్ బ్రహ్మం యేసు రత్నం గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తంపై తప్పుడు ఆరోపణలు చేసిన ఒంటెద్దు నరసింహారెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

## నైతిక విలువలతో కూడిన నాయకుడు ఉత్తం

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి



**కోదాడ అక్షిత ప్రతినిధి** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై ఒంటెద్దు నరసింహారెడ్డి చేసిన ఆరోపణలను కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. హైదరా బాద్‌లోని తెలంగాణ భవన్‌లో చేసిన వ్యాఖ్యలు నిరాధారణ మైనవని ఆయన పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దేశ రక్షణలో సేవలందించి, ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని, ఆయనపై అసత్య ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. నరసింహారెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కోదాడ హుజూర్నగర్ లో తిరిగే ప్రసక్తే లేదని పార్టీ క్యాడర్ ఆగ్రహంతో ఉన్నదని అన్నారుఈ వ్యవహారంపై కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో నరసింహారెడ్డి పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈర్ల సీతారాం రెడ్డి, భాషబోయిన భాస్కరరావు, మందలపు శేషు, సర్పంచులు పాలకి సురేష్, బల్గురి స్నేహ దుర్గయ్య, మందుల నాగయ్య, హాజీ నాయక్, కన్నా రెడ్డి, జయసింహారెడ్డి, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలపై అవగాహన

## గ్రామ సర్పంచ్, కళ్యాణ్ నాయక్



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి** అంగ న్వాడీలో 18 సంవత్స రాలు లోపు ఉన్న బాలికలపై అవగాహన కార్యక్రమం గౌరి పల్లి లో గ్రామ సర్ప ంచ్, కళ్యాణ్ నాయక్. ఉప సర్పంచ్. రమేష్ యాదవ్. పాల్గొని కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో బాలికలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ ఆడపిల్లలు రోజు మంచి ఆహారం తీసుకుంటూ మంచి అలవాట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు సమా జంలో జరుగుతున్న పరిణామాలను ఉద్దేశిస్తూ ప్రతి విద్యార్థిని మంచి చెడు తెలుసుకోవాల్సిన బాధ్యత ఉంది అదేవిధంగా 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికలు పెళ్ళికి వద్దు అన్ని చెప్పాలి. ప్రతి విద్యార్థిని మంచి చెడు తెలుసుకోవాలి మీకు ఏమైనా ఇబ్బంది ఉంటే అమ్మానాన్నలకు షేర్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా అమ్మాయిలు ఫోన్ లకు దూరంగా ఉండాలని సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సైలజ గ్రామ సెక్రెటరీ నరసింహ ఆశా వర్కర్ మహేశ్వరి, తదితరులు పాలొగొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

బుధవారం |29| మార్చి| 2026

## సేవాదళ్ సమర్థ శిక్షణ శిబిరంలో పాల్గొన్న వి.జగదీశ్వర్ గౌడ్ ,యలమంచి ఉదయ్ కిరణ్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహిస్తున్న "సమర్థ-శిక్షణ శిబిరం"లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ శేరిలింగంపల్లి నియోజక్ వర్గానికి చెందిన పలువురు నాయకులు ,మియాపూర్ యువనాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ హాజర య్యారు.ఈ సందర్భంగా వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, సేవాదళ్ అనేది కేవలం ఒక సంస్థ కాదని, క్రమశిక్షణ, సేవా భావం, త్యాగం అనే విలువలపై నిలిచిన శక్తివంతమైన వేదిక అని పేర్కొన్నారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల హక్కుల కోసం పోరాడుతూ, స్వాతంత్ర్య సమరం నుండి సామాజిక న్యాయం వరకు కీలక పాత్ర పోషించిందని తెలిపారు.కాంగ్రెస్ అంటే సేవ... సేవ అంటే ప్రజల గెలుపు. ప్రజల పక్షాన పోరాటమే సేవాదళ్ ధర్మం అని ఆయన పేర్కొన్నారు. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొంది ంచడం, దేశ నిర్మాణంలో వారి భాగస్వామ్యాన్ని బలపరచడం, ప్రతి కార్యకర్తను సేవా దిశగా తీర్చిదిద్దడం ఈ శిక్షణ శిబిరం ప్రధాన ఉద్దేశమని వివరించారు.ఈ శిబిరం ద్వారా సేవాదళ్ కార్యకర్తలు నాయకత్వ నైపుణ్యాలు, ప్రజా సమస్యలపై అవగా హన, క్రమశిక్షణ, ఐక్యత వంటి విలువలను అలవరుచుకు ంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దే వేదికగా ఈ శిక్షణ శిబిరం నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు విజయభాస్కర్ రెడ్డి , సౌందర్య రాజన్ , ప్రణీత్, రత్నాచారి,సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజాసేవ, కార్యకర్తలకు అండగా నల్లబండగూడెంలో ఘనంగా రామచంద్రరావు పుట్టినరోజు వేడుక.

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవిత




**కోదాడ అక్షిత ప్రతినిధి** బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు జన్మదిన వేడుకలు, ఆయన సొంత గ్రామం నల్లబండ గూడెం నందు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు, వికలాంగులకు, నూతన వస్త్రాలు అందజేశారు.

అనంతరం కవిత రెడ్డి మాట్లాడుతూ రామచంద్ర రావు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా ఆదుకునే గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తిని పేర్కొన్నారు. పుట్టినరోజు వేడుకలు స్వగ్రామంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల అధ్యక్షుడుగాదరి పుల్లారావు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ అలసకాని శరవేశ్వరరావు భవాని రాష్ట్ర సీనియర్ నాయకులను నూనె సులోచన బొల్లి శెట్టి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి, రైతు సహకార సంఘాల కొనుగోలు

**కేంద్రాల దోపిడి విధానాన్ని అరికట్టండి**

**ధాన్యం బస్తా తూకాల్లో అక్రమాలు జరుగుతున్నాయి**

**40 కిలోల700 గ్రాముల బదులు 41 కిలోల 400 గ్రాముల తూకంతో మోసం**

**తేమ బెరుకుల పేరుతో ధాన్యం మిల్లుకు వెళ్లినంక కొంత ధాన్యం కటింగ్**

**వేసవి ఎండల్లో నీరు నీడ వంటి మౌలిక సదుపాయాల కరువు**

**సిపిఐ(ఎం) మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి**



**నాగారం అక్షిత న్యూస్ :-** మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని ఐకెపి మరియు రైతు సహ కార సంఘాల కేంద్రాలకు రైతులు తీసుకొస్తున్న వరి ధాన్యం రోజులు గడుస్తున్న ఇప్పటికి కొన్ని కేంద్రాలలో కాంటాలు వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ (ఎం) మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినా సరైన సమయంలో తూకాలు వేయకపోవడం, కొనుగోలు ప్రక్రియ ఆలస్యం కావడం వల్ల రైతులకు నష్టపోతున్నారని తెలిపారు. మంగళవారం సిపిఐ (ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మామిడి పల్లి గ్రామంలోని ఐకెపి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో ఐకెపి కేంద్రంలో సరైన సౌకర్యాలు లేకపోవడం, గన్ని సంచులు తగినంతగా అందుబా టులో లేకపోవడం, ధాన్యం పేరుకుపోవడం వంటి సమస్యలను వారు గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కేంద్రాలు రైతులకు ఆశా కిరణాలుగా ఉండాల్సింది పోయి గాలిలో దీపాల్లా మారిపోయాయని మండిపడ్డారు. రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి ధాన్యానికి కనీస మద్దతు ధర కూడా సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తేమ ఎక్కువగా ఉందని, బెరుకులు ఉన్నాయని వివిధ కారణాలు చూపుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలి పారు. తూకాలు వేయడంలో జరుగుతున్న అక్రమాలు, ప్రభుత్వ నిబంధనలు 40 కిలోల 700 గ్రాములు పెట్టాల్సిన ఒక బస్తా తూకం, అందుకు విరుద్ధంగా, ఐకెపి కేంద్రాల నిర్వాహకులు 41 కిలో 400 గ్రాముల తూకం వేయటం జరుగుతుంది. వేసవికాలంలో మండే ఎండలను దృష్టిలో పెట్టు కొని ఐకెపి కేంద్రాలలో మౌలిక వసతులు లేకపో వడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం చల్లని మంచినీరు కూడా లేకపోవడం, వడదెబ్బ కారణంగా మజ్జిగ లాంటి పానీయాలు లేకపోవడం, సరైన నీడ వసతి కొరకు టెంట్ల వసతి కల్పించకపోవడం, పై వసతులు కల్పించ లేదని ప్రశ్నించిన వాళ్లకు ఐకెపి సెంటర్ల ఓపెనింగ్ రోజే ముడుపులతో నోర్లు మూపించడం గత కొన్ని సంవత్సరాల నుండి ఇలా జరుగుతుందని ఐకెపి సెంటర్ల అవినీతిని దుయ్యబట్టారు. రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి ధాన్యానికి కనీస మద్దతు ధర కూడా సకాలంలో అందడం లేదని, తేమ ఎక్కువగా ఉందని, బెరుకులు ఉన్నాయని వివిధ కారణాలు చూస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ కటింగ్ ల పేరుతో ఐకెపి నిర్వాహకులు మోసాలు చేస్తున్నారని తెలిపారు. తూకాలు వేయడంలో జరుగుతున్న అక్రమాలు, మోసాలను వెంటనే అరికట్టాలని తక్షణమే మండల తహశీల్దార్ మరియు ఏపిఎం, సీసీలు పర్యవేక్షణ చేసి ఐకెపి నిర్వాహకుల దోపిడీ విధానాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాల్లో హమాలీ కార్మికులను తక్షణమే ఏర్పాటు చేసి రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కాంటాలు వేయాలని అన్నారు. అలాగే అకాల వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ధాన్యం ఎక్కువ రోజులు బయట ఉండటం వల్ల రైతులు భారీ నష్టాలు చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు మొల్కాపురి పుల్లయ్య, రైతులు మల్లయ్య, రాములు, వెంకన్న, రామకృష్ణ, ఎల్లయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నిరుద్యోగ అభ్యర్థులను రేపటి అధికారులుగా చూడాలన్నదే నా సంకల్పం..

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ..**

**గ్రామీణ యువతకు అందుబాటులో అవకాశాల వేదికలను సృష్టిస్తున్న సుంకిరెడ్డి కృషి అభినందనీయం..**





**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి** కల్వకుర్తి పట్టణ కేంద్ర ంలో నిరుద్యోగ యువతలో కొత్త ఆశలు నింపుతూ ,ప్రతిభకు దిశా నిర్దేశం చేస్తూ.. సుంకిరెడ్డి నాల్గవ ఉచిత ఎస్సై మరియు కానిస్టేబుల్ శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా జరిగిం ది,ఈ సందర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి నిరుద్యోగ అభ్యర్థులను రేపటి అధికారులుగా చూడాలన్నదే నా సంకల్పం అని గ్రామాల్లో ప్రతిభ ఉంది కానీ అవకాశాలు కొరత కూడా ఉంది,ఆ అవకాశాల కొరతను భర్తీ చేయ డానికే ఈ ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తు న్నాం అని,మీరు నేడు ఆర్థిక పరిస్థితులతో ఇబ్బం దులు పడుతున్న అభ్యర్థులు,కానీ రేపు మిమ్మల్ని అధికారులుగా మలోచేందుకే ఈ ప్రయత్నం అని,మన గ్రామీణ ప్రాంత నిరుద్యోగుల పరిస్థితి ఎలా ఉంటుందో స్వయంగా ఎదుర్కొన్న వ్యక్తిగా మీలో ఒకడిగా ఆలోచించి,పట్టుదల ఉన్న యువతకు పరిస్థితులు అడ్డంకి కాకూడదనే ప్రతి మండల కేంద్రంలో గ్రామీణ అందుబాటులో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నామని,ప్రభుత్వ ఉద్యోగం ఒక నియామకం మాత్రమే కాదని,అది కుటుంబ గౌరవం, సమాజంలో గుర్తింపు,సేవా బాధ్యత అని పేర్కొన్నారు,ఉచిత శిక్షణ కేంద్రాల ఏర్పాటుతో పాటు అవసరమైన వసతులు అందిస్తూ గ్రామీణ నిరుద్యోగ యువతకు మరింత అండగా నిలుస్తామని తెలిపారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ. గ్రామీణ యువతకు అందుబాటులో అవకాశాల వేదికలను సృష్టిస్తున్న సుంకిరెడ్డి కృషి అభినంద నీయం,సుం కిరెడ్డి చేపడుతున్న ఈ కార్యక్రమం కేవలం శిక్షణ కేంద్రం మాత్రమే కాదు,గ్రామీణ యువత జీవితాలను మార్చే గొప్ప కార్యక్రమంగా కొనియాడారు,ఫీజులు కట్టలేక కలలు వదులుకునే పేదింటి విద్యార్థులు ఇలాంటి ఉచిత శిక్షణ కేంద్రాలు భవిష్యత్ ఆశాకిరణలుగా నిలుస్తున్నాయని, చాలా మంది అవకాశాల లేమితో వెనకబడుతున్నారు, ఇలాంటి కార్యక్రమాలు వారిలో ఆత్మవిశ్వాసం నింపుతున్నా యి,సుంకిరెడ్డి సేవా దృక్పథం రాజకీయాలకు అతీతమని, యువత భవిష్యత్తుపై బాధ్యతతో చేస్తున్న కృషి నిజంగా అభినందనీయం అని పేర్కొంటూ,ఈ శిక్షణ కేంద్రం నుంచి పెద్ద ఎత్తున భవిష్యత్ పోలీస్ అధికారులు రావాని అదే ఈ కార్యక్రమానికి నిజమైన గౌరవం ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు.శిక్షణ కేంద్రంలో చేరిన విద్యార్థులు మాట్లాడుతూ తమలాంటి గ్రామీణ నిరుద్యోగ యువతకు ఇది గొప్ప అవకాశం అని,మా పరిస్థి తుల్లో కోచింగ్ అనేది మాకు చాలా ఖర్చుతో కూడుకున్న పరిస్థితి అని,ఇలాంటి పరిస్థితుల్లో మాకు సుంకిరెడ్డి సహకారంతో గొప్ప అవకాశం లభించింది అని,ఉద్యోగం సాధించి ఈ నమ్మకాన్ని నిలబెడతాం అంటూ,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసున్న జేఏసీ చైర్మన్ సదానందం గౌడ్,సీనియర్ పాత్రికేయులు ప్రహ్లాద్ ,పరిపూర్ణం,శ్రుతిలయ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్ దాస్ ,తో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



జన గణన స్వీయ నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి అక్షిత బ్యూరో : జన గణన ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్వీయ నమోదు చేసుకున్నారు. జన గణనలో ఎవరికి వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేలా అందుబాటులోకి తెచ్చిన ఆన్ లైన్ వెబ్ సైట్ ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్నారు.

కలెక్టరేట్ సమావేశం మందిరంలో మంగళవారం అదనపు కలెక్టర్ పాండు, సెన్సెస్ శాఖ అసిస్టెంట్‌డైరెక్టర్ రమాదేవి, సిపిఒ తో కలిసి కలెక్టర్ మీడియా తో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జన గణన ప్రక్రియను సులభంగా, సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ స్వీయ గణన విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఆన్లైన్ ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ వివరాలను వెబ్ పోర్టల్ లో కానీ , మొబైల్ యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. స్వీయ గణన ఈ నెల 26 నుండి ప్రారంభమైందని,మే 10వ తేదీ వరకు స్వీయ నమోదు చేసుకోవచ్చని సూచించారు. జన గణనకు సంబంధించిన సమాచారాన్ని 15 నిమిషాల వ్యవధిలో పూర్తి చేసుకోవచ్చని అన్నారు. వివరాలు నమోదు చేసిన అనంతరం ప్రత్యేకమైన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి జారీ చేయబడుతుందని తెలిపారు. ప్రభుత్వంచే నియమించబడిన ఫీల్డ్ ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయిలో ఇంటికి వచ్చిన సమయంలో వారికి సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి నెంబర్ తెలియజేయాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను ప్రస్తుతం ఆన్లైన్ పోర్టల్ ద్వారా స్వీయ నమోదు చేసుకుంటే, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన సమాచారాన్ని సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి ద్వారా ఎన్యుమరేటర్ పరిశీలించి ధృవీకరిస్తారని అన్నారు. దీనివల్ల ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో ఉండే వారు, విద్యార్థులు, వలస కార్మికులు, ప్రయాణాల్లో ఉన్న ప్రజలు కూడా జనగణనలో వివరాలు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. స్వీయ గణనలో ఖచ్చితమైన చిరునామా, సరైన వివరాలు నమోదు చేయాలని, వీటి ఆధారంగానే ఎన్యుమరేటర్లను నియమించడం జరుగుతుందన్నారు. జనగణన ప్రక్రియలో సాంకేతికతను వినియోగించి సమగ్రతను పెంచడం, ప్రతి పౌరుడి వివరాలు జన గణనలో చేరేలా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ స్వీయ గణన ప్రక్రియను జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

ప్రతి ఒక్కరి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా కల్పించారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎంతగానో దోహదపడే జన గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, జిల్లాలో ఈ ప్రక్రియ విజయవంతం అయ్యేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. డిజిటల్ స్వీయ గణన గురించి ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ప్రజలను చైతన్య పరచాలని కలెక్టర్ కోరారు.

# నూతన కలెక్టర్ దివాకర కు టీఎన్జీవోస్ యూనియన్ ఘన స్వాగతం

ఖమ్మం/అక్షిత బ్యూరో : ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దివాకర టిఎస్ ని నిన్న ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటానని సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఉద్యోగ సంఘాలు ప్రజల్లో మంచి పేరు విశ్వాసం సంపాదించేలా పని చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో పనిచేయాలని ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి చేరేలా కృషి చేయాలని అన్నారు.యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించి సంఘాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ని కోరారు. జిల్లా అభివృద్ధి ప్రజా సేవల మెరుగుదల దిశగా తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్‌ఎస్ జైపాల్ టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్ అస్లాం ఖాన్ లలిత



కుమారి జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్ ఏలూరి కోటార్ హరికృష్ణ రాధిక రెడ్డి టీఎన్జీవోస్ కల్లూరు యూనిట్ అధ్యక్షులు కె.పెద్ద పుల్లయ్య రఘునాథపాలెం యూనిట్ అధ్యక్షులు ఎం వీరయ్య టీఎన్జీవోస్

ఈసీ మెంబర్ ఎన్ విజయ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు ఫజల్ మెడికల్ ఫోరం అధ్యక్షులు సైదులు ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజ్ కుమార్ టీఎన్జీవోస్ నాయకులు వెక్కిరాల శ్రీనివాస్ శంకర్ చంద్రశేఖర్ పవన్ వెంకట్ రెడ్డి, కోమలి అబ్దుల్ రావుఫ్ విజయలక్ష్మి ఫాతిమా రమ్య దేవేందర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం

## మాజీ సీడీసీ చైర్మన్ భీసం చేన్నకేశవరెడ్డి



వనపర్తి అక్షిత ప్రతినిధి : కొత్తకోట మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు సెంటర్లకు గత ఇరవై రోజులుగా ధాన్యం వస్తున్నా ఇంకా ప్రారంభం కావడం లేదని ఉమ్మడి పాలమూరు జిల్లా సిడిసి మాజీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భీసం చేన్నకేశవరెడ్డి ఆరోపించారు. కొత్తకోట పట్టణ శివారులోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో చాలా చోట్ల పిఎసిఎస్ ఐకెపి ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితమే హడావుడిగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఇప్పటివరకు ధాన్యాన్ని కొన్నది లేదు. పత్తాలేని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట కోసి కుప్పలు పోస్తే వాటిని కొనే నాథుడే లేడు. రోడ్లపైనే పడిగాపులు కాస్తున్న రైతన్నలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర విడి తక్షణమే వరి ధాన్యాన్ని కొనాలని లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో కొత్తకోట పట్టణ కౌన్సిలర్ తిరుపతయ్య, రైతులు జలంధర్ రెడ్డి, రంగారెడ్డి, వేంకట్ రెడ్డి, గోవిందు రెడ్డి, వేముల దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల బంద్ నిర్ణయం అమలయ్యేనా..

## గ్రామ ప్రజల్లో చర్చ

## కొనసాగించాలని కొందరు..

## అమ్మొద్దని మరికొందరు..



వలిగొండ/అక్షిత న్యూస్: గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహించొద్దని గ్రామ సభలో నిర్ణయిస్తూ పాలకవర్గం దీని అమలు చేయాలని తీర్మానం చేయడం జరిగింది. దీంతో గ్రామంలోని డప్పు చాటింపు వేసి గ్రామ ప్రజలందరికీ తెలియజేయడం జరిగింది. వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో ఇటీవల బెల్ట్ షాపు నిర్వహించొద్దని తీర్మానం చేస్తూ గ్రామ సభ నిర్వహించడం జరిగింది. దీనితో బెల్ట్ షాపులను బంద్ చేస్తే ఇప్పటివరకు గ్రామ పంచాయతీకి కొంత డబ్బును గ్రామపంచాయతీకి చెల్లిస్తూ బెల్ట్ షాపులో నిర్వహించడం జరిగింది. బెల్ట్ షాపులు నిర్వహించొద్దని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం లేవగానే కొంతమంది వ్యక్తులు టీ తాగే బదులు మందుకు అలవాటు పడుతుండడంతో మద్యం బెల్ట్ షాపులను బంద్ చేయిస్తే ఈ పరిస్థితి ఉండదని ప్రజలు వాపోతున్నారు.

### గ్రామ ఆదాయానికి గండి

ఇదంతా ఒక భాగమైతే గ్రామంలో ని మద్యం ప్రియులు మాత్రం గ్రామపంచాయతీకి వచ్చే ఆదాయానికి గండు పడుతుందని, లక్షల రూపాయలు ఇచ్చే ఆదాయానికి అడ్డుపడుతున్నట్లుగా వారు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజల ఆరోగ్యం ముఖ్యమా..?అని గ్రామపంచాయతీకి వచ్చే ఆదాయం ముఖ్యమా..? అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

# మే డే స్ఫూర్తితో కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

## సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు




**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శ్రీనివాస్ అధ్యక్షతన మేడే సన్నాహక సమావేశం జరిగినది. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలోనీ సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని మేడే ఉత్సవాల్లో ప్రతీ కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ప్రధానంగా 140 సంవత్సరాల క్రితం ఎనిమిది గంటల పని దినాల కోసం జరిగిన మహోత్తర పోరాటం వల్ల కార్మికులు అనేక హక్కులు చట్టాలు సాధించుకున్నప్పటికీ నేటి పాలకులు కార్మిక చట్టాలకు హక్కులకు భంగం కలిగించే చర్యలు చేపడుతున్నారని వాటిని రక్షించుకోవడం కోసం ప్రతి కార్మికుడు ముందుకు రావాల్సిన అవసరం ఉందని యూనియన్లు ఉన్నా లేకున్నా కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటంలో యూనియన్లతో నిమిత్తం లేకుండా ప్రతి కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో హమాలీ సంఘం ,భవన నిర్మాణ కార్మిక సంఘం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వివిధ సంఘాల నాయకులు ఎన్ బాలయ్య శ్రీశైలం రాజు గౌడ్ యాదయ్య చంద్రయ్య పర్వతాలు రమేష్ రజసంగం జిల్లా ఉపాధ్యక్షులు చిలుక బాల్రెడ్డి సిపిఎం నాయకులు ఏపీ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ సి ఎచ్ ప్రియాంక

## గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలి



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** నారాయణ పేట మండలం సింగారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సీ. హెచ్. ప్రియాంక పరిశీలించారు.కేంద్రానికి ఇంతవరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చిందని,తేమ శాతం సరిగ్గా ఉంటుందా అని అధికారులను అడిగి



తెలుసుకున్నారు.ధాన్యం తేమ శాతాన్ని ఆమె చెక్ చేశారు.నిన్న సాయంత్రం కురిసిన తేలిక పాటి వర్షానికి కేంద్రంలోని ధ్యానం ఏమైనా తడిసిందా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణకు అవసరమైన తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్ఫాలిన్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు,గన్ని బ్యాగులు అందుబా టులో ఉంచుకోవాలని,ఇంకా అవరమైన వాటి కోసం ఇండెంట్లు పెట్టి తెప్పించుకోవాలని ఆమె సూచించారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలింప చేయాలన్నారు.ఒకరిద్దరు రైతులతో మాట్లాడి కేంద్రానికి ఎప్పుడు వచ్చారు ? ఎన్ని బస్తాల ధ్యానం తీసుకువచ్చారని వాకబు చేశారు.కేంద్రంలో కొనుగోలు చేసిన సన్న రకం,దొడ్డు రకం వడ్లను వేరువేరుగా నిల్వ చేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు.జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు,కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను ఆయా మిల్లులకు తరలించే ప్రక్రియ గురించి రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో డీసీవో ఎన్. ప్రసాద్ రావు,అసిస్టెంట్ డీసీవో ఆంజనేయులు,సివిల్ సప్లై అధికారి సైదులు,స్థానిక సింగిల్ విండో కార్యాలయ సీ.వో.పళ్ళ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామబంటు హనుమాన్‌కి ఘనంగా ఆకు పూజ

## అభయాంజనేయ స్వామి దేవాలయంలో మహా అన్నదానం



**కోదాడ అక్షిత** కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 194 వ మంగళవారం ను పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలు మేడి రాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం మేడి బిక్షమయ్య, మల్లిఖార్జున రావు, శశి, రేయాన్ష్ ఆదినరసింహ, వేమూరి సుధాకర్ రావు, శ్రీలక్ష్మి, రాహుల్, ఉదయ్ వెంకటేష్, నాగరాజు, మాణిక్యం, మధులిక, చరణ్ తేజ్ ఇతర దాతలు సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు అన్నదానాన్ని ప్రారంభించారు. ఆంజనేయ స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, అన్నదాన నిర్వాహకులు డి. హనుమంత రావు,వి. కృష్ణమూర్తి,సెక్రటరీ తిరుపతయ్య,శిరీష,బ్యాటరీచారి ఉమా మహేశ్వరరావు,పెద్ది శేషు,ఆకుల పుల్లారావు,క్రాంతి బిఎల్ఎన్ రెడ్డి బి. సత్యం,వి.రామారావు,కె రవి కుమార్,డాక్టర్ శ్రీకాంత్,పీ శ్రీనివాసరావు రామకృష్ణ పవన్,సతీష్, రంగా.శ్రీను,ప్రకాష్,లక్ష్మారెడ్డి, నరేష్, గాంధీ, వి.రాంప్రసాద్, వెంకటకృష్ణ, విశాల్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక మున్సిపల్ కో-ఆప్షన్ నూతన పాలకవర్గం ఎన్నిక

## దుబ్బాక మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికలో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.






**దుబ్బాక అక్షిత ప్రతినిధి :** దుబ్బాక మున్సిపాలిటీలో మంగళవారం నిర్వహించిన కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక కార్యక్రమంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.పరిపాలన అనుభవం కలిగిన కోటాలో గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి, ఆస యాదగిరి, ఎం.డి ఖలీల్, ఎం.డి నసీం చిన్న కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా పనిచేస్తూ దుబ్బాక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.నూతనంగా ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులు తమకు అవకాశం కల్పించి ప్రోత్సహించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తమ ఎన్నికకు మద్దతు తెలిపిన కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ , మున్సిపల్ ఛైర్మన్ శ్రీరామ్ సంగీత, రవీందర్, వైస్ ఛైర్మన్ ఆస సులోచన స్వామి , కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత పెంచుతాం

## తెలంగాణ స్టేట్ యూత్ ఇంచార్జి భవ్య



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ పదవుల్లో యువతకు మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తామని తెలంగాణ స్టేట్ యూత్ ఇంచార్జ్ భవ్య పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతానికి యువత కీలక శక్తిగా నిలుస్తుందని తెలిపారు. యువతకు తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందన్నారు.ఈ అంశాన్ని ఉన్నత స్థాయి నాయకత్వం ముందు ప్రస్తావిస్తామని స్పష్టం చేశారు. యువతలో ఉన్న ఉత్సాహం, ఆలోచనా శక్తి,నాయకత్వ లక్షణాలు పార్టీని మరింత బలోపేతం చేస్తాయని భవ్య పేర్కొన్నారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె అభినందించారు.కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించి, వారికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే ప్రతి యువకుడికి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధిష్టానానికి సూచిస్తామని తెలిపారు.అనంతరం ఎలిమినేట్ అభినయ్ మాట్లాడుతూ యువతకు అవకాశాలు కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని అన్నారు.జిల్లాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్,ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సహకారాలు యూత్ కాంగ్రెస్ ఉంటాయని అన్నారు.రాబోయే ఎన్నికల్లో యువ శక్తిని సమన్వయం చేసి పార్టీ విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పొన్నం తరుణ్,జిల్లా ఇంచార్జిలు సురేష్,రమ్యకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్య, కుక్కడప్పు మహేష్,జావిద్ బేగ్, బొడ్డు సాయి తదితరులు పాల్గొన్నారు.